18-09-2023 ప్రాత:మురళి ఓంశాంతి "బాప్ దాదా" మధువనం

"మధురమైన పిల్లలూ - తండ్రి ఆశ ఏమిటంటే, పిల్లలు పూర్తి-పూర్తిగా నష్టోమోహులుగా అవ్వాలి, ఎప్పుడైతే - బాబా, మీరు మా వారు, మేము మీ వారము అని దృఢమైన ప్రతిజ్ఞను చేస్తారో, అప్పుడే సత్యమైన ప్రీతి జోడించబడుతుంది"

ప్రశ్న:- రుద్రుడైన శివబాబా ద్వారా రచించబడిన యజ్ఞానికి మరియు మనుష్యుల ద్వారా రచించబడుతున్న యజ్ఞాలకు మధ్యన ఉన్న ముఖ్యమైన తేడా ఏమిటి?

జవాబు:- మనుష్యులు ఏ యజ్ఞాలనైతే రచిస్తారో, అందులో యవలు-నువ్వులు మొదలైనవాటిని స్వాహా చేస్తారు, అవి స్థూలమైన యజ్ఞాలు. తండ్రి ఏ యజ్ఞాన్ని అయితే రచించారో, అది అవినాశీ జ్ఞాన యజ్ఞము, అందులో మొత్తం పాత ప్రపంచమంతా స్వాహా అవుతుంది. 2. ఆ యజ్ఞాలు కొద్ది సమయం కొరకు కొనసాగుతాయి, ఈ యజ్ఞము ఎప్పటివరకైతే వినాశనమవ్వదో అప్పటివరకు కొనసాగుతూనే ఉంటుంది. ఎప్పుడైతే పిల్లలైన మీరు కర్మాతీత అవస్థకు చేరుకుంటారో, అప్పుడు యజ్ఞం సమాప్తి అవుతుంది.

పాట:- బలహీనునితో బలవంతుని యుద్ధము... (నిర్బల్ సే లడాయి బల్వాన్ కీ...)

ఓం శాంతి. దీనిని పాఠశాల అని కూడా అంటారు మరియు జ్ఞాన యజ్ఞము అని కూడా అంటారు అని ఇప్పుడు పిల్లలకు తెలుసు. పాఠశాల లెక్కలో చూసినట్లయితే లక్ష్యము-ఉద్దేశ్యమైతే తప్పకుండా ఉండాలి. ఇప్పుడిది యజ్ఞానికి యజ్ఞము కూడా మరియు పాఠశాల కూడా. ఇది రుద్ర జ్ఞాన యజ్ఞము, వారు దీనిని కాపీ చేస్తారు. వారు స్థూల యజ్ఞాలను రచిస్తారు. అందులో యవలు-నువ్వులు మొదలైనవాటి ఆహుతిని వేస్తారు, అలాగే ఇంకొక చాలా పెద్ద యజ్ఞాన్ని కూడా రచిస్తారు, అక్కడ నలువైపులా శాస్త్రాలను పెడతారు. చాలా పెద్ద స్థలం తీసుకుంటారు. అక్కడ ఒకవైపు బియ్యము, నెయ్యి, పిండి మొదలైనవన్నీ పెడతారు మరియు ఇంకొకవైపు శాస్త్రాలన్నింటినీ కూడా పెడతారు. ఏ శాస్త్రాన్ని అడిగితే, అది వినిపిస్తారు, మరోవైపు అక్కడ యజ్ఞంలో స్వాహా కూడా చేస్తూ ఉంటారు. తండ్రి అంటారు - రుద్రుడు అన్నది నా పేరు. రుద్ర భగవానుడు జ్ఞాన యజ్ఞాన్ని రచించారు అని అంటారు కూడా. దీనికి రుద్ర జ్ఞాన యజ్ఞము అన్న పేరు వచ్చింది. ఏ విధంగా నెహ్రూ వెళ్ళిపోయిన తర్వాత నెహ్రూ మార్గము, నెహ్రూ పార్క్ మొదలైన పేర్లను పెట్టారు. ఇప్పుడు రుద్రుడు అనగా శివ భగవానుడు. వారే రుద్ర జ్ఞాన యజ్ఞాన్ని రచించారు. ఈ యజ్ఞంలో మొత్తం పాత సృష్టి అంతటి ఆహుతి జరుగుతుంది. ఇది ఎవరి బుద్ధిలోనైనా ఉంటుందా. ఇది ఎంత పెద్ద సృష్టి. పట్టణాలు ఎంత దూరదూరాలలో ఉంటాయి. అన్నీ ఈ అవినాశీ జ్ఞాన యజ్ఞంలో ఆహుతి అవుతాయి. పాత ప్రపంచ వినాశనమైతే తప్పకుండా జరగనున్నది, ఆ తర్వాత కొత్త ప్రపంచం తయారవుతుంది. వినాశనం జరగడానికి ప్రకృతి వైపరీత్యాలు కూడా సహాయం చేస్తాయి, కావున ఇది రుద్ర రాజస్వ అశ్వమేధ అవినాశీ జ్ఞాన యజ్ఞము. అవినాశీ అనగా ఎప్పటివరకైతే వినాశనమవ్వదో అప్పటివరకు కొనసాగుతూనే ఉంటుంది. ఇటువంటి యజ్ఞము ఇంకెవరిదీ జరగదు. ఎక్కువలో ఎక్కువ ఒక నెల చేస్తారు. గీతను కూడా ఒక నెల వినిపిస్తారు. ఇప్పుడు తండ్రి అర్థం చేయిస్తారు - నేను ఈ జ్ఞాన యజ్ఞాన్ని రచించాను. ఇది రాజస్వ అశ్వమేధ యజ్ఞము అనగా మీ రథమేదైతే ఉందో, దానిని స్వాహా చేయాలి, బలిహారం చేయాలి. వారు వేరే పేరు పెట్టారు. దక్ష ప్రజాపతి యొక్క యజ్ఞాన్ని చూపిస్తారు, అందులో గుర్రాన్ని కాలుస్తారు. అదొక పెద్ద కథ. తండ్రి అర్థం చేయిస్తారు - ఇది నా అవినాశీ జ్ఞాన యజ్ఞము. అవినాశీ ద్వారా అవినాశీ యజ్ఞము. అలాగని ఇది ఎప్పటికీ కొనసాగుతూ ఉంటుందని కాదు. ఎప్పుడైతే మొత్తం ప్రపంచమంతా స్వాహా అయ్యే సమయం వస్తుందో, అప్పటివరకూ ఈ యజ్ఞం కొనసాగుతుంది ఎందుకంటే తండ్రి జ్ఞాన సాగరుడు. భక్తి యొక్క శాస్త్రాలైతే ఎన్నో ఉన్నాయి. తండ్రి జ్ఞాన సాగరుడు కావున తప్పకుండా వారి వద్ద కొత్త జ్ఞానముంటుంది. తండ్రి తమ పూర్తి పరిచయాన్ని ఇస్తారు మరియు సృష్టి చక్రము ఎలా తిరుగుతుంది, అది కూడా అర్థం చేయిస్తారు, దీని ద్వారా ఆత్మ త్రికాలదర్శిగా అవుతుంది. త్రికాలదర్శికి సంబంధించిన జ్ఞానాన్ని ఇంకెవరూ ఇవ్వలేరు. ఒకటేమో జ్ఞానాన్ని ధారణ చేయాలి, ఇంకొకటి పిల్లలైన మీరు యోగబలంతో వికర్మాజీతులుగా అవ్వాలి. జన్మ-జన్మాంతరాల పాపాల భారం ఏదైతే తలపై ఉందో, అది కాలిపోవడానికి సమయం పడుతుంది. ఎన్ని సంవత్సరాలు గడిచాయి, అయినా ఇంకా కర్మాతీతులుగా అవ్వలేదు. ఎప్పుడైతే కర్మాతీత అవస్థ వస్తుందో, అప్పుడు యజ్ఞము కూడా సమాప్తమవుతుంది. ఇది చాలా గొప్ప యజ్ఞము. దాని గుర్తులను కూడా చూస్తున్నారు, ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఇక ముందు ప్రకృతి వైపరీత్యాల యొక్క ఏర్పాట్లు జరగడాన్ని కూడా మీరు చూస్తారు. ఒక్కోసారి జోరుగా వరదలు వస్తాయి, ఒక్కోసారి భూకంపాలు, ఒక్కోసారి కరువు వస్తుంది. ఆ మనుష్యులేమో - 4 సంవత్సరాల ప్లాన్ తయారుచేసాము, ఆ తర్వాత

ధాన్యము ఎంతగానో వృద్ధి చెందుతుంది అని ప్రగల్భాలు పలుకుతారు. అరే, తినేటువంటి మనుష్యులు కూడా చాలా ఎక్కువగా ఉన్నారు కదా. కేవలం మనుష్యులు మాత్రమేనా, మిడతలు, పురుగులు మొదలైనవి కూడా తినేస్తాయి. వరదలు వస్తాయి, ఎంతో నష్టాన్ని కలుగజేస్తాయి. పాపం ఇది వారికి తెలియదు. కరువు మొదలైనవి తప్పకుండా వస్తాయని మీకు తెలుసు. వాటి గుర్తులు కనిపిస్తున్నాయి. కాస్త యుద్ధం ప్రారంభమయ్యిందంటే ఇక ధాన్యం రావడమే ఆగిపోతుంది. ఇంతకుముందు యుద్ధాలలో ఎన్ని స్టీమర్లు మునిగిపోయాయి. ఒకరినొకరు ఎంతో నష్టపరుచుకున్నారు.

తండ్రి అంటారు - 5000 సంవత్సరాల క్రితం కూడా ఈ యజ్ఞాన్ని రచించాను మరియు మీరు రాజయోగాన్ని నేర్చుకున్నారు. యజ్ఞము అనేది బ్రాహ్మణుల ద్వారా రచించడం జరుగుతుంది. గీతలోనైతే యుద్ధము మొదలైన విషయాలను వ్రాసారు. సంజయుడు మొదలైనవారు కూడా ఉన్నారు. ఇవన్నీ భక్తి మార్గపు సామాగ్రి. ఇవి కూడా అవినాశీయే. మళ్ళీ భక్తి మార్గంలో ఇదే సామాగ్రి వెలువడుతుంది. రామాయణము మొదలైన శాస్త్రాలేవైతే వెలువడ్డాయో, అవి మళ్ళీ వెలువడుతాయి. ఎవరి రాజధాని అయితే కొనసాగిందో, ఆంగ్లేయులు వచ్చారు, ముసల్మానులు వచ్చారు, వారంతా ఒకప్పుడు ఉండి వెళ్ళారు, వారు మళ్ళీ వస్తారు. అప్పుడు మళ్ళీ విభజన జరుగుతుంది. ఈ విషయాల గురించి మీరే తెలుసుకోగలరు, మీలో కూడా నంబరువారుగా ఉన్నారు. కొందరికైతే అసలేమీ తెలియదు. తండ్రి అర్థం చేయిస్తున్నారు - ఎన్ని యజ్ఞాలను రచిస్తారు. వాస్తవానికి ఇది అశ్వమేధ అవినాశీ రుద్ర జ్ఞాన యజ్ఞమని, దీనిని రుద్రుడైన శివ భగవానుడే రచించారని, శ్రీకృష్ణుడు కాదని వారికి అర్థం చేయించాలి. శ్రీకృష్ణుని యొక్క ఆ చిత్రమైతే సత్యయుగంలోనే లభిస్తుంది, ఇంకెప్పుడూ లభించదు ఎందుకంటే ఆ నామ, రూప, దేశ, కాలాలు అన్నీ మారుతూ ఉంటాయి. శ్రీకృష్ణుడు వచ్చి స్వయాన్ని పతిత-పావనుడిగా చెప్పుకోవడమనేదైతే జరగదు. పతిత-పావనుడు ఒక్క పరమాత్మయే. మరి ముందు నుండే మీ రూపాన్ని ఎందుకు చూపించలేదు అని మీరు అనకూడదు. అలా జరుగదు. అన్నీ ముందు నుండే ఏమైనా చెప్తారా. మీరు అంటారు - ముందు నుండే ఈ జ్ఞానాన్ని ఎందుకు ఇవ్వలేదు, ఒకే రోజులో జ్ఞానాన్ని ఎందుకు ఇవ్వరు? కానీ అలా జరుగదు. వీరు జ్ఞాన సాగరుడు కావున తప్పకుండా మెల్ల-మెల్లగా వినిపిస్తూ ఉంటారు. అందరూ ఒకేసారి ఏమైనా చదువుకుంటారా. నంబరువారుగా చదువుకుంటారు మరియు చదువుకోవడానికి సమయం పడుతుంది. దీని పేరే అవినాశీ రుద్ర జ్ఞాన యజ్ఞము. ఇప్పుడు ఇదైతే ఎక్కడా వ్రాసి లేదు. భారత్ యొక్క ప్రాచీన సహజ రాజయోగము అని శాస్త్రాలలో నిమిత్తమాత్రంగా కేవలం పదాలు ఉన్నాయి. అచ్చా, ప్రాచీనము అంటే ఎప్పుడు? మొదట్లో. కావున తప్పకుండా ఈ అవినాశీ జ్ఞాన యజ్ఞం ద్వారానే స్వర్గాన్ని తయారుచేసి ఉంటారు. తండ్రి అంటారు - నేను కల్పకల్పము సంగమయుగంలో వస్తాను. వారు పొరపాటు చేసారు, సమయాన్ని మార్చేసారు. అంతేకాక సత్యయుగం యొక్క ఆయువును లక్షల సంవత్సరాలని వ్రాసేసారు, ప్రగల్భాలు పలికారు. ఇవి నాలుగు భాగాలు. స్వస్తికను కూడా 4 భాగాలుగా చేస్తారు - జ్ఞానము మరియు భక్తి. అర్ధకల్పము జ్ఞానము పగలు, అర్ధకల్పము భక్తి రాత్రి. జ్ఞాన ప్రారబ్ధంగా వెన్న లభిస్తుంది, భక్తి ప్రారబ్ధంగా మజ్జిగ లభిస్తుంది. అలా పడిపోతూ-పడిపోతూ పూర్తిగా అంతమైపోతారు. కొత్త ప్రపంచము మళ్ళీ తప్పకుండా పాతదిగా అవ్వాల్సిందే. కళలు తగ్గిపోతూ ఉంటాయి, అందుకే దీనిని భ్రష్టాచారీ, వికారీ అని అంటారు. ఇది అసురీ ప్రపంచము కదా. ఈ భక్తి మొదలైనవి చేయడం ద్వారా భగవంతుడు ఎప్పటికీ లభించరు అని మీకు తెలుసు. భక్తి అయితే చేస్తూనే వచ్చారు, అది ఎప్పటికీ ఆగదు. ఒకవేళ భగవంతుడు లభించినట్లయితే భక్తి ఆగిపోవాలి కదా. భక్తి అర్ధకల్పము నడుస్తుంది. ఈ విషయాలన్నింటి గురించి మనుష్యులకు అర్థం చేయించవలసి ఉంటుంది. ప్రపంచము కొత్తదిగా ఎలా అవుతుంది అనేది చిత్రాల ద్వారా చూపించి అర్థం చేయించాలి. పాత ప్రపంచం సమాప్తమై మళ్ళీ కొత్త ప్రపంచం స్థాపనవుతుంది. ఇప్పుడు ఎగ్జిబిషన్ (ప్రదర్శినీ) మొదలైనవాటిని ఎవరైనా పెద్దవారితో ఉద్ఘాటన చేయించాల్సి ఉంటుంది. సహాయమైతే తీసుకోవాల్సి ఉంటుంది కదా. వారికి మళ్ళీ ధన్యవాదాలను తెలపడం జరుగుతుంది. అభినందనలు తెలపడానికి టెలిగ్రామ్ పంపించడం జరుగుతుంది. ఎంత గొప్ప-గొప్ప టైటిల్స్ ను తమపై పెట్టించుకున్నారు. శ్రీ శ్రీ అనే టైటిల్ ను కూడా పెట్టించుకున్నారు. శ్రీ శ్రీ అయిన తండ్రి అర్థం చేయిస్తున్నారు - శ్రేష్ఠాచారీ ప్రపంచము ఉండేది, ఇప్పుడు భ్రష్టాచారిగా ఉంది. మళ్ళీ తండ్రి శ్రేష్ఠాచారులుగా తయారుచేసేందుకు వచ్చారు. వారేమో ముందు నుండే తమపై శ్రీ అన్న టైటిల్ ను పెట్టుకుంటారు. వాస్తవానికి శ్రీ లక్ష్మి, శ్రీ నారాయణుడు అని సత్యయుగంలోనే అంటారు. రాజులకు శ్రీ అన్న టైటిల్ ను ఎప్పుడూ ఇచ్చేవారు కాదు. వారిని హిజ్ హైనెస్ (మహాశయుడు) అని అంటారు. అందరికన్నా పెద్దవారైన హిజ్ హోలీనెస్ (మహాశయులు) లక్ష్మీ-నారాయణులను రాజులు కూడా పూజిస్తారు ఎందుకంటే వారు పవిత్రమైనవారు. వీరు స్వయం పతితులు. పావనమైన రాజులను హిస్ హోలీనెస్ (మహాశయులు) అని అంటారు. ఇప్పుడైతే హిజ్ హైనెస్ కు బదులుగా ఎన్నో టైటిల్స్ ను అందరికీ ఇచ్చేస్తారు. శ్రీ శ్రీ అని అంటూ ఉంటారు. ఇప్పుడు అనంతమైన తండ్రి మిమ్మల్ని శ్రేష్ఠంగా తయారుచేస్తున్నారు. కొత్త

ప్రపంచం ఎలా స్థాపనవుతుంది అనేది చిత్రాల ద్వారానే అర్థం చేయించగలరు. మేము భ్రష్టాచారుల నుండి శ్రేష్ఠాచారులుగా తయారుచేసే సేవను చేస్తాము, మీరు ఉద్ఘాటన చేయండి. క్షణంలో జీవన్ముక్తి అని మహిమ చేయబడింది కదా అని వారికి అర్థం చేయించాలి. అర్థం చేయించేవారు చాలా యాక్టివ్ గా ఉండాలి, చురుకుగా ఉండాలి. మిలిట్రీవారు ఎంత టిప్-టాప్ గా ఉంటారు. పిల్లలైన మీ పేరు ఎంత గొప్పగా ఉంది - శివ శక్తి సైన్యము! ఈ జ్ఞానము అబలలకు, అహల్యలకే లభిస్తుంది. ఇక్కడి విషయాలే అద్భుతమైనవి. భగవంతుడు ఉన్నతోన్నతమైనవారు మరియు చదివిస్తున్నది ఎవరికో చూడండి! అహల్యలకు, గూని ఉన్నవారికి. భగవానువాచ - వారికి రాజయోగాన్ని నేర్పిస్తాను, డ్రామాలో ఈ విధంగా నిశ్చయించబడి ఉంది. కానీ అందరూ తమను తాము పాపాత్ములుగా ఏమైనా భావిస్తారా. తండ్రి అంటారు - ఈ అంతిమ జన్మలో పవిత్రంగా అయినట్లయితే ఒక్క క్షణంలో జీవన్ముక్తిని పొందగలుగుతారు. రావడమైతే ఎంతోమంది వస్తారు. ఆశ్చర్యం కలిగించేలా వింటారు, వినిపిస్తారు, బాబాకు చెందినవారిగా అవుతారు, అయినా మళ్ళీ పడిపోతారు మరియు పారిపోతారు. ఇది మొదటి నుండీ జరుగుతూనే ఉంది. ఉదయమేమో - మాకు దృఢమైన నిశ్చయముంది అని అంటారు, సాయంత్రమేమో - నాకు సంశయముంది, నేను వెళ్ళిపోతాను, నేను నడవలేను అని అంటారు. గమ్యం ఉన్నతమైనది, నేను సెలవు తీసుకుంటాను అని అంటారు. ఇది డ్రామా విధి. తండ్రిని వదిలి వెళ్ళిపోతారు. మాయ ఎంత శక్తివంతమైనదంటే నడుస్తూ-నడుస్తూ ఉండగా చెంపదెబ్బ వేస్తుంది. పిల్లలేమో - బాబా, కాస్త నెమ్మదించమని మాయకు చెప్పండి అని అంటారు. బాబా అంటారు - నేనైతే ఇంకా వేడిగా ఉండమని మాయకు చెప్తాను. తండ్రి అంటారు - జాగ్రత్తగా ఉండండి, మాయ దెబ్బ వేసి మీరు చిక్కుకుపోవడం అనేది జరగకూడదు. జనకుని వలె గృహస్థ వ్యవహారంలో ఉంటూ జీవన్ముక్తిని పొందాలి అని మీరు కోరుకుంటారు.

తండ్రి అంటారు - ఒక్క జన్మ పవిత్రంగా అయినట్లయితే మీరు స్వర్గానికి అధిపతులుగా అవుతారు. మనుష్యులకు విషముపై (వికారాలపై) ఎంత ప్రేమ ఉంది. నడుస్తూ-నడుస్తూ పడిపోతారు. మనము వివాహం చేసుకోవాలని అనుకోకపోతే ప్రభుత్వం ఏమీ చేయలేదు. ఇలా అర్థం చేయించండి - పూజారిగా అయి అందరి ముందూ తల వంచడానికి అసలు నేను పతితముగా ఎందుకు అవ్వాలి? నేను కుమారిగా ఉన్నట్లయితే అందరూ నా ముందు తల వంచుతారు, మరి నేను పూజ్యంగా ఎందుకు ఉండకూడదు. పవిత్రంగా, పూజ్యంగా అవ్వండి అని అనంతమైన తండ్రి చెప్తారు. ఒకే ఒక్క రాజయోగం యొక్క పరీక్ష ఉంది. ఎంతమంది ఎక్కుతారు మరియు పడిపోతారు. ప్రతి ఒక్కరూ తమ-తమ పాత్రను అభినయిస్తారు. కల్పపూర్వం ఏదైతే జరిగి ఉంటుందో, ఆ రిజల్టే ఉంటుంది. ఇది డ్రామా, మనము పాత్రధారులము. పూర్తి నష్టోమోహులుగా అవ్వాలి, అప్పుడే తండ్రితో పూర్తిగా ప్రీతి జోడించబడుతుంది. బాబా, ఇక మేమైతే కేవలం మిమ్మల్నే స్మృతి చేస్తాము, మీ నుండి వారసత్వాన్ని తీసుకునే తీరుతాము. ఈ విధంగా ప్రతిజ్ఞ చేయవలసి ఉంటుంది, అప్పుడే స్త్రీ-పురుషులు ఇరువురూ పవిత్రంగా అయి స్వర్గధామానికి వెళ్ళగలుగుతారు. ఇరువురూ జ్ఞాన చితిపై కూర్చుంటారు. ఇలా ఎన్నో జంటలు తయారవుతారు. అప్పుడిక త్వరత్వరగా వృక్షము పెరగడం మొదలవుతుంది. అచ్ఛా!

మధురాతి-మధురమైన సికీలధే పిల్లలకు మాత-పిత బాప్ దాదాల ప్రియస్మృతులు మరియు గుడ్ మార్నింగ్. ఆత్మిక పిల్లలకు ఆత్మిక తండ్రి నమస్తే.

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. ఈ అవినాశీ జ్ఞాన యజ్ఞంలో మీ ఈ రథముతోపాటు సర్వస్వాన్ని స్వాహా చేయాలి. సేవ కొరకు చాలా-చాలా చురుకుగా మరియు తెలివైనవారిగా అవ్వాలి.

2. మాయ ఎంత వేడిగా ఉన్నా కానీ, అప్రమత్తంగా ఉంటూ దాని చెంపదెబ్బ నుండి స్వయాన్ని రక్షించుకోవాలి. గాభరా పడకూడదు.

వరదానము:- దయా భావాన్ని ధారణ చేసి సర్వుల సమస్యలను సమాప్తం చేసే మాస్టర్ దాతా భవ

ఏ ఆత్మల సంపర్కంలోకి వచ్చినా, ఎవరు ఎటువంటి సంస్కారము కలవారైనా, అపోజిషన్ చేసేవారైనా, స్వభావాలతో ఎదుర్కొనేవారైనా, క్రోధులైనా, ఎంతటి విరోధులైనా, మీ దయా భావన వారి అనేక జన్మల కఠిన లెక్కాచారాలను క్షణంలో సమాప్తం చేస్తుంది. ఇప్పుడు కేవలం మీ అనాది-ఆది, దాతాతనపు సంస్కారాలను ఇమర్జ్ చేసుకుని దయా భావాన్ని ధారణ చేసినట్లయితే బ్రాహ్మణ పరివారం యొక్క సర్వ సమస్యలు సమాప్తమైపోతాయి.

స్లోగన్:- మీ దయాహృదయ స్వరూపము మరియు దృష్టి ద్వారా ప్రతి ఆత్మను పరివర్తన చేయడమే పుణ్యాత్మగా అవ్వడము.